తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
సోమవారం
25 ఆగష్టు 2025
పేజీలు : 8
Follow :

# కమీ''''షనరే "
# కాం''ట్రాక్టర్''
# అంతా నేనే..!



✧మున్సిపల్ లో డిప్యూటీ ఇంజనీర్,అసిస్టెంట్ ఇంజనీర్ ఉన్న నామ మాత్రమే ✧పారిశుధ్యం పక్కన పెట్టు...రోడ్ ప్యాచ్ వర్కులు ముందరపెట్టు ✧రోడ్డు ప్యాచ్ వర్కు పనులను టెండర్లు పిలవక పోవడం లో ఆంతర్యం ఏంటి ✧పారిశుద్ధ కార్మికులతో రాత్రి వేళ రోడ్డు ప్యాచ్ వర్కులు ✧రోడ్ ప్యాచ్ పనుల కు గ్యారంటీ ఎవరిది...? ✧కార్మికులకు ఏమన్నా ప్రమాదం సంభవిస్తే ఎవరు బాధ్యులు..?

**కోరుట్ల బ్యూరో (జనంసాక్షి):** కోరుట్ల పట్టణమంతా కంపు కొడుతున్న మున్సిపల్ కమిషనర్ రవీందర్ కు మాత్రం డబ్బు కొడుతుందా....? సొమ్ము ను నీళ్ళ పాలు చేస్తుండా..? అంటే నిజమే అంటున్నారు. కోరుట్ల పట్టణ ప్రజలు అదే ఎలా చేస్తుండో చూద్దాం మరి. కోరుట్ల పట్టణానికి ఒక మంచి పేరు ఉంది.కోరుట్ల ప్రజలు మంచి వారు ఎలా చెపితే వారు అలాగే ఉంటారు.అని అదే ప్రభుత్వ అధికారులకు చులకనగా అయింది.కోరుట్ల మున్సిపల్ కార్యాలయంలో అదే తంతు జరుగుతుంది. వివరాల్లోకి వెళ్తే కోరుట్ల మున్సిపల్ పరిధిలో సుమారు 33 వార్డులు ఉంటాయి.ఒక్కొక్క వార్డులో సుమారుగా 1500 నుండి 2000 పైగా ఓటర్లు ఉన్నా కూడా పట్టణ జనాభా సుమారుగా 50 వేల మంది కి పైగా ఓటర్లు ఉంటారు.జగిత్యాల జిల్లా కేంద్రం లోనే కోరుట్ల మున్సిపల్ గ్రేడ్ 2 గా ఉన్న ఇప్పటికీ సరైన కమీషనర్ ను నియమించకపోవడం అలాగే హైదరాబాద్లో సెక్రెటరీ ఆఫీసులో సీనియర్ అసిస్టెంటుగా ఉన్న వారిని ప్రమోషన్లో భాగంగా కోరుట్ల కు నియమించడం కోరుట్ల 2 గ్రేడుకు నియమించడం మున్సిపల్ వ్యవస్థ గురించి తెలియకపోవడం కోరుట్ల ప్రజల దౌర్భాగ్యం.

**కంపు కొడుతున్న పాంటిపు ఎక్కడ**

కోరుట్ల పట్టణం ఒకప్పుడు డిల్లీ లో హైదరాబాద్లో శానిటేషన్ విభాగాలో పరిశుద్ధం పై బహుమతులు తీసుకునా సందర్భాలు ఎన్నో ఉన్నాయి. కానీ ఇప్పుడు కోరుట్ల పట్టణంలో ప్రతి వార్డులో శానిటేషన్ అస్తవ్యస్తంగా ఉన్నాయి.వర్ష కాల సమయంలో డ్రైనేజీ వ్యవస్థ కంపు కొడుతూ దోమల బెడదతో మలేరియా, టైపాడ్, డెంగ్యూ తో ప్రజలు హాస్పిటల్ పాలవుతున్నారు.గత రెండు రోజుల క్రితం ఒక వ్యాపారవేత్త డెగ్యు జ్వరం వచ్చి మరణించారు. అయిన కోరుట్ల పట్టణంలో మున్సిపల్ అధికారులు శానిటేషన్ పై తగు జాగ్రత్త చర్యలు తీసుకోకపోవడం లేదని ఒక వ్యక్తి మున్సిపల్ కార్యాలయం కు వెళ్లి మా ఇంటి ప్రక్కన పరిసరాలు పరిశుభ్రంగా లేవని దోమల బెడద ఎక్కువగా ఉన్నాయని వాటిని ఎలాగైనా శుభ్రంగా చేయాలని కమిషనర్ కు వినివించ గా అతనిపై కోపంగా మాట్లాడినటు,అలాగే తను చెప్పిన పనులు చేస్తలేడాని ఒక మున్సిపల్ అధికారికి **మిగతా 5లో**



## రాజన్న సేవలో ప్రముఖులు

### స్వామివారిని దర్శించుకున్న ప్రభుత్వవిప్ ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝ, ఎస్పీ మహేష్ బి.గీతే

**వేములవాడ, ఆగస్టు 24 (జనంసాక్షి):** దక్షిణ కాశిగా ప్రసిద్ధిగాంచిన వేములవాడ రాజరాజేశ్వర స్వామివారిని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ, జిల్లా ఎస్పీ మహేష్ బి.గీతే ప్రత్యేక దర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అతిథులను ఆలయ అధికారులు, వేద పండితులు సాంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. అద్దాల మండపంలో అర్చకులు ఆశీర్వదించారు,అనంతరం ఆలయ ఇన్చార్జి ఈవో రాధాబాయి స్వామివారి లడ్డు ప్రసాదం అందజేశారు.

## ఈనెల 31 వరకు మాత్రమే అవకాశం

పెద్ద కొడప్గల్ ఆగస్టు 24 (జనంసాక్షి): 2025-26 విద్యా సంవత్సరానికి ఓపెన్ పదవ తరగతి, ఓపెన్ ఇంటర్ ప్రవేశాల దరఖాస్తుకు అపరాధ రుసుముతో ఈనెల 31 వరకు అవకాశం ఉందని పెద్ద కొడప్గల్ ఓపెన్ స్టడీ సెంటర్ అసిస్టెంట్ కోఆర్డినేటర్ కిషోర్ ఆదివారం తెలిపారు. 14 సంవత్సరాల వారు ఓపెన్ 10వ తరగతికి, 10 పాస్ అయిన వారు ఓపెన్ ఇంటర్ కి ప్రవేశం పొందవచ్చని తెలిపారు. ఇతర వివరాలకు పాఠశాలకు వచ్చిగానీ లేదా 9705771871, 9493859898 సంప్రదించాలన్నారు.


## నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన అనిల్ కుమార్




**గంభీరావుపేట ఆగస్టు 24 జనంసాక్షి):** మండల నూతన ఎస్సైగా ఆదివారం రోజు అనిల్ కుమార్ బాధ్య తలు స్వీకరించారు. ఈయన ఇంతకుముందు వేములవాడ టౌన్ ఎస్సైగా విధులు నిర్వహించారు. గంభీరావు పేట ఎస్సైగా ఉన్న , రమాకాంత్ బోయినపల్లి బదిలీ అ య్యారు. ఈ సందర్భంగా నూతన ఎస్సై అనిల్ కుమార్, మాట్లాడుతూ మండలంలోని ప్రజలందరికీ అందుబాటు లో ఉంటూ పోలీస్ స్టేషన్కు వచ్చే ఫిర్యాదులకు సమన్వయం అందిస్తానని తెలి పారు. సమస్యలు పరిష్కరిస్తూ. మండలంలో శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా కృషి చేస్తానని, అదేవిధంగా మండలంలోని ప్రజలందరూ పోలీసు వారికి సహకరించాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలు నిర్వహించే వారిపై చట్టరీత్యా కఠినంగా వివరించడం జరుగుతుందని వారు తెలియజేశారు.

## మోపాల్, ముదక్ పల్లిలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు

### వసతి గృహాలు, ఎంపీడీఓ, తహసీల్ కార్యాలయాల సందర్శన



**నిజామాబాద్ జిల్లా బ్యూరో ఆగస్టు 23 (జనంసాక్షి) :** జిల్లాలోని మోపాల్, ముదక్ పల్లిలో నిజామాబాద్ జిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి శనివారం రాత్రి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ముదక్ పల్లి గ్రామంలోని ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలుర వసతి గృహాన్ని, మోపాల్ మండల కేంద్రంలోని బీసీ బాలుర హాస్టల్, ఎంపీడీఓ, తహసీల్దార్ కార్యాలయాలను సందర్శించారు. మోపాల్, ముదక్ పల్లి హాస్టళ్లను తనిఖీ చేసి, విద్యార్థుల హాజరును పరిశీలించారు. విద్యార్థులకు రాత్రి భోజనంలో అందించిన ఆహార పదార్థాలు మెనూకు అనుగుణంగా ఉన్నాయా అని పరిశీలించారు. భోజనం సక్రమంగా అందిస్తున్నారా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. స్టడీ అవర్స్, కిచెన్, స్టోర్ రూమ్ లను తనిఖీ చేసి, వార్డెన్ లను వివరాలు అడిగి తెలుసుకున్నారు. మెనూ ప్రకారం విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలని, ప్రతి రోజు ఫేస్ రికగ్నిషన్ ద్వారా వంద శాతం హాజరు నమోదు జరగాలని అన్నారు. వసతి గృహాలలో అందుబాటులో ఉన్న తాగునీరు, టాయిలెట్స్ తదితర సదుపాయాలు పరి శీలించి, ఇంకనూ ఏమైనా సౌకర్యాలు అవసరం ఉన్నాయా అని ఆరా తీశారు. విద్యార్థులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని అన్నారు. అంతకుముందు కలెక్టర్ మోపాల్ ఎంపీడీఓ, తహసీల్దార్ కార్యాలయాలను సందర్శించారు. స్థానిక సంస్థల ఎన్నికల సన్నద్ధత ఏర్పాట్ల గురించి ఎంపీడీఓ రాములు నాయక్ ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఓటరు జాబితాను పరిశీలించి, పొరపాట్లకు తావులేకుండా జాగ్రత్తగా పరిశీలన చేయాలని సూచించారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సమర్ధవంతంగా నిర్వహించేలా సన్నద్ధమై ఉండాలని అన్నారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్, భూభారతి దరఖాస్తుల పరిష్కారానికి చేపడుతున్న చర్యల గురించి డిప్యూటీ తహసీల్దార్ సరిత ను ఆరా తీశారు. దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.

## వినూత్న రీతిలో ప్రచారానికి శ్రీకారం చుట్టిన యువ సంకల్ప ఫౌండేషన్



**సుల్తానాబాద్,ఆగస్టు 24(జనంసాక్షి)** : సుల్తానాబాద్ పట్టణం గాంధీనగర్ కు చెందిన సీనియర్ పాత్రికేయులు యువ సంకల్ప ఫౌండేషన్ ముఖ్య సలహాదారులు చిలగాని విశ్వనాథ్ పుట్టినరోజు సందర్భంగా హంగులు ఆడంబరాలు కాకుండా కేకులు కట్ చేయకుండా పదిమందికి ఆదర్శంగా నిలవాలని సంకల్పంతో త్వరలో వినాయకుని నవరాత్రులను దృష్టిలో పెట్టుకొని తన ఇంట్లో మట్టి వినాయకుని పూజించాలని, ప్రతి ఒక్కరు మట్టి గణపతి పూజించాలని ప్రజల్లో అవగాహన తీసుకురావడం కోసం పుట్టినరోజు సందర్భంగా మట్టి గణపతిని బహుకరించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షులు తుమ్మ రాజ్ కుమార్ ప్రధాన కార్యదర్శి తుమ్మ నిశాంత్ ఆశాడప క్రాంతి కుమార్,సీనియర్ పాత్రికేయులు,సామల హరికృష్ణ,మాజీ వార్డ్ సభ్యులు విజయ శ్రీనివాస్,మేడి శ్రీధర్,బొబ్బిలి శ్యాం పటేల్,పెండ్యాల సమ్మిరెడ్డి,కుర్మ ధీరజ్,ఆదర్శ యూత్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## త్రాగునీటి సమస్య లీకేజీలపై ప్రత్యేక దృష్టి

### మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్



**సుల్తానాబాద్,ఆగస్టు 24(జనంసాక్షి)** : సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డులలో త్రాగునీటి సమస్య కొరత లేకుండా లీకేజీల సమస్య శాశ్వత పరిష్కారం చేస్తూ సుల్తానాబాద్ మున్సిపల్ ప్రజలకు త్రాగునీటిని అందించేందుకు ప్రత్యేక దృష్టి సారించినట్లు మున్సిపల్ కమిషనర్ తిప్ప రాజు రమేష్ స్పష్టం చేశారు. ఆదివారం మున్సిపల్ పరిధిలోని 5వ వార్డులో త్రాగు నీటి ఇబ్బందులను అధిగమించేందుకు లీకేజీ పనులతో పాటు జరుగుతున్నటువంటి పైప్ లైన్ నిర్మాణ పనులను కమిషనర్ తిప్పరాజు రమేష్ పరిశీలించారు. పారిశుద్ధ్య కార్మి కులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ తిప్పరాజు రమేష్ మాట్లాడుతూ మున్సి పల్ పరిధిలోని 14 వార్డులలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకు ండా త్రాగు నీటిని సరఫరా చేసేందుకు చర్యలు చేపట్టినట్టు తెలిపారు. ప్రజలు త్రాగునీటి సమస్య ఉంటే తన దృష్టికి తీసుకురావాలని వెంటనే పరిష్కారం చేస్తానని స్పష్టం చేశారు

## స్పందన క్రీడాకారులను అభినందించిన వాకర్స్




**యైటింక్లయిన్ కాలని ఆగస్టు 24 (జనంసాక్షి) :** గోదావరిఖనిలో జిఎం కాలనీలో జరిగిన పాఠశాల స్థాయి ఖో ఖో అండర్-14 బాలికల విభాగంలో విన్నర్స్ జట్టును ఆదివారం ఏపీజే అబ్దుల్ కలాం స్టేడియంలో స్పందన పాఠశాల క్రీడాకారులను ప్రత్యేకంగా వాకర్స్ అభినందించారు. నిత్యం స్టేడియంలో శిక్షణ తీసుకోవడం వలన క్రీడాకారులుగా ఎదుగుతారని దానికి మీరే నిదర్శనం అని విద్యార్థులను ఉద్దేశించి కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మాజీ కార్పొరేటర్ మారెల్లి రాజిరెడ్డి అన్నారు. గత వేసవి కాలం నుండి ప్రతిరోజు క్రమం తప్పకుండా గ్రౌండ్‌కు వచ్చి ప్రాక్టీస్ చేయడం వల్లనే మొదటి స్థానంలో నిలవడం గొప్ప విషయమన్నారు. పిల్లలని నిత్యం గ్రౌండ్‌కు పంపిస్తున్న తల్లిదండ్రులకు ఈ సందర్భంగా అభినందనలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రవి, శనిగరం తిరుపతి పాఠశాల కరస్పాండెంట్ ఓదెలు యాదవ్, వాకర్స్ తదితరులు పాల్గొన్నారు.

## 18వ డివిజన్ అల్లూరులో మొక్కల పంపిణీ



యైటింక్లయిన్ కాలని ఆగస్టు 24 (జనంసాక్షి) : కార్పోరేషన్ పరిధిలోని 18వ డివిజన్ అల్లూరు గ్రామంలో గ్రామ స్తులకు మొక్కల పంపిణీ చేశారు. ఆదివారం రామగుండం ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ ఆదేశాల మేరకు ప్రతి ఇంటింటికి మొక్కలు పంపిణీ చేయడం జరిగిందని డివిజన్ మాజీ కార్పోరేటర్ మారెల్లి రాజి రెడ్డి తెలిపారు. ప్రతి ఇంట చెట్టును నాటి వాటిని సంరక్షించాలని, పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు తోడ్పడాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మార్క రాజు, రాకేష్, కుమార్, వెంకటేష్, ఉప్పునూతల యాదగిరి, మోత్కూరి లక్ష్మయ్య గౌడ్, నాసరపు వెంకటి, బుర్ర శ్రీనివాస్, రాజు, ఉదయ్, పోశం, రాములు ఆర్‌పి రమాదేవి, నర్మ దా, సత్తెమ్మ సృజన, తదితరులు పాల్గొన్నారు.

# "కేటీఆర్" వల్లే సిరిసిల్ల నేతన్నలకు సమస్యలు

### కే.కే మహేందర్ రెడ్డి.కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జ్



**రాజన్న సిరిసిల్ల బ్యూరో, ఆగస్టు 24 (జనంసాక్షి)** సిరిసిల్ల నియోజకవర్గ శాసనసభ్యులు బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు వల్లె సిరిసిల్ల నేతన్నలు సమస్యల్లో కూరుకు పోయారని కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జ్ కే.కే. మహేందర్ రెడ్డి విమర్శించారు. ఆదివారం సిరిసిల్లలో ఏర్పాటు చేసిన సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి కే.కే.మహేందర్ రెడ్డి మాట్లాడుతూ సిరిసిల్ల నేతన్నల సమస్యలపై సిరిసిల్ల నియోజకవర్గ శాసనసభ్యులు, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు సిరిసిల్ల నేతన్నల గురించి మంత్రులకు లేఖ రాయడం హాస్యాస్పదంగా ఉందని విమర్శించారు. గడిచిన తొమ్మిది సంవత్సరాలుగా బతుకమ్మ చీరల ఆర్డర్ పేరుతో సిరిసిల్ల వస్త్ర పరిశ్రమను విధ్వంసం చేశారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం సిరిసిల్ల నేత పరిశ్రమను బాగు చేసేందుకు 50 కోట్లతో నూలు బ్యాంకు ఏర్పాటు చేయడం జరిగిందని గతంలో ఉన్న బతుకమ్మ చీరల బకాయిలను చెల్లించడం జరిగింది అన్నారు. స్వార్థ రాజకీయాల కోసం సిరిసిల్ల నేతన్నలను కేటీఆర్ స్వార్థ రాజకీయాల కోసం వాడుకున్నారని ఆరోపించారు. నేతన్నలకు ఉపాధి కల్పించడం కోసం ఇందిరా మహిళా శక్తి ద్వారా 2.70 కోట్ల చీరల ఉత్పత్తికి ఆర్డర్ ఇవ్వడం జరిగిందని అన్నారు. త్రిఫ్ట్ పథకం ద్వారా ప్రభుత్వం నేతన్నలకు లబ్ధి చేకూర్చిందని తెలిపారు. 26వ తేదీ న త్రిఫ్ట్ పథకం ద్వారా నేతన్నలకు మరోసారి లబ్ధి చేకూర్చేందుకు ఏర్పాట్లు జరుగుతున్న క్రమంలో "కేటీఆర్ " లేఖల డ్రామా ఆడుతున్నారని మండిపడ్డారు. సిరిసిల్ల నేతన్నలకు వాస్తవాలు తెలుసని ఇలాంటి నాటకాలు కట్టిపెట్టాలని అన్నారు. సమావేశంలో పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## పెన్షన్ దార్ల సన్నాహక సదస్సును విజయవంతం చేయండి



**రుద్రంగి ఆగస్టు 24 (జనం సాక్షి)**వికలాంగులు, వయోవృద్ధులు, వితంతువుల, గీత, చేనేత, బీడీ కార్మికుల పెన్షన్లను పెంచాలని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూరుద్రంగి మండల గ్రామపంచాయతీ పరిధిలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు దయ్యాల నారాయణ ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్మించారు. ఇట్టి సమావేశానికి ముఖ్య అతిథులుగా పుట్ట రవి మాదిగ ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల జిల్లా ఇన్చార్జి హాజరై మాట్లాడుతూ... 2023 ఎలక్షన్ల ముందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వికలాంగుల వృద్ధులు వితంతువుల చేయూత పెన్షన్ దారుల పెన్షన్లను పెంచుతానని మాట ఇచ్చి మాట నిలబెట్టుకోలేదు కాబట్టి పెన్షన్లు పెంచాలని డిమాండ్ చేస్తూ వచ్చేనెల 1వ తారీకున వేములవాడ నియోజకవర్గం లో పెన్షన్ దార్ల సన్నాహాక సదస్సు ను విజయవంతం చేయాలని,ఇట్టి సదస్సుకు ముఖ్య అతిథులుగా పద్మశ్రీ అవార్డు గ్రహత మందకృష్ణ మాదిగ హాజరవుతారు పెన్షన్ల పెంపు పై ఆయన మాట్లాడుతారు కావున పెన్షన్ దారులు పెన్సిన్ రాని వాళ్లు వేలాదిగా వచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఇట్టి కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ఆవునూరి ప్రభాకర్, గుండా థామస్, కానాపురం లక్ష్మణ్, ఎలగందుల బిక్షపతి, మండల నాయకులు బడుగు సంజీవ్,బోయిని నరసయ్య, గంగవ్వ, రమ్య, లక్ష్మి, బేగం తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు అంత గుంతలు,బొందలు రాకపోకలు ఎలా

**రాయికల్ ఆగస్టు 24(జనం సాక్షి ):** రాయికల్ పట్టణంలోని ఒకటవ వార్డులో కల్లు మండవ నుండి శివాలయం గుడి వరకు దాదాపు రెండు కిలో మీటర్ల కు పైగా విస్తారించి ఉన్న మట్టి రోడ్డు పూర్తిగా గుంతలు బొందలు ఏర్పడ్డాయి దాంతో నిత్యం వెలది మంది వాహన చోదకులు ఇట్టి రోడ్డు వలన అనేక ఇబ్బందులు పడుతున్నారు వర్షాకాలం కావడంతో వాటిలో నీరు నిండి లార్వా తయారు అయ్యి దాంతో చుట్టూ పక్కల ప్రజలు విష జర్వాలు పలు అవుతున్నాయి మరియు వాహన చోదకుల వాహనాలు స్కిడ్ అయి గాయాల పలు అయినా సంఘటనలు అనేకం ఉన్నాయి ,పాదచారులకు నడవడం కూడ మరింత కష్టంగా మారింది సదురు పురపాలక సంఘం అధికారులకు స్పందించి తక్షణ మంమ్మత్తుచేయించాలనిప్రజలువిజ్ఞప్తిచేస్తున్నారు



## అక్టోబర్ 9న జరగబోయే మహా గర్జన విజయవంతం చేయండి ఎమ్మార్పీఎస్ నాయకులు



**గంభీరావుపేట ఆగస్టు 24 (జనం సాక్షి): మండల** కేంద్రంలోని ఎమ్మార్పీఎస్ మం డల నాయకులు అక్టోబర్ 9న జరిగే వికలాంగుల మ హా గర్జనను విజయవ ంతం చేయాలని, దీనికి ముఖ్య అతిథిగా మందకృష్ణ మాది గ హాజరవుతారని, ఆదివారం రోజు బీసీ కాలనీ, మరియు బరిగలగూడెం కాలనీలలో సభను విజయవంతం చేయాలని, ప్రభుత్వం ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని కోరారు, ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల నాయకులు బరుకుటం తిరుపతి మాదిగ, ప్రధాన కార్యదర్శి ఇరిగి సందీప్, జిల్లా కన్వీనర్ సాడి మేళ శోభారాణి, సీనియర్ నాయకులు స్వామియేల్, పరశురాములు, తిరుపతి, ప్రవీణ్, శ్రీహరి, ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

## తెలంగాణ సారస్వత పరిషత్ శాశ్వత సభ్యులుగా "గరిపెల్లి'.



రాజన్న సిరిసిల్ల బ్యూరో, ఆగస్టు 24 (జనంసాక్షి). తెలంగాణ సారస్వత పరిషత్ శాశ్వత సభ్యులుగా గరిపెల్లి అశోక్ నియామకం అయ్యారు. సిరిసిల్ల జిల్లాకు చెందిన గరిపెల్లి అశోక్ ఉపాధ్యాయులుగా పనిచేస్తునే బాల సాహిత్యంలో విశేష సేవలను అందించారు. గరిపల్లి అశోక్ నియామకం పట్ల పత్తిపాక పౌండేషన్, గరిపల్లి ట్రస్ట్, మానేరు రచయితల సంఘం హర్షం వ్యక్తం చేసింది.

# సింగరేణిలో కారుణ్య నియామకాలను రద్దు చేసే కుట్ర జరుగుతోంది



**యైటింక్లయిన్ కాలని ఆగస్టు 24 (జనంసాక్షి)** : సింగరేణిలో కారుణ్య నియామకాలను రద్దు చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యం కలిసి కుట్రలు చేస్తున్నాయని, అట్టి కుట్రలను కార్మిక వర్గంతో కలిసి తిప్పి కొట్టేందుకు గుర్తింపు సంఘం ఏఐటియుసి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి వై.వి.రావు పేర్కొన్నారు. ఆదివారం సెంటినరీ కాలనీలోని కే.ఎల్.మహేంద్ర భవన్‌లో ఆయన ఇటీవల జరిగిన మెడికల్ బోర్డులో పిట్ ఫర్ సేం జాబ్‌కు చెందిన బాధిత కార్మికుల కుటుంబాలతో కలిసి వారి సమస్యలను తెలుసుకొని అనంతరం ఆయన మాట్లాడుతూ సింగరేణి లో జూలై 30, 31 తేదీల్లో జరిగిన హయ్యర్ రెఫరల్ మెడికల్ బోర్డులో అనారోగ్యం తో బాధపడుతున్న కార్మికుల ను అన్ ఫిట్ చేయాల్సి ఉండగా, ఫిట్ ఫర్ సేం జాబ్ అని ఫిట్ చేయడాన్ని ఆయన తీవ్రంగా వ్యతిరేకించారు. అనారోగ్యంతో బాధపడుతున్న కార్మికులు మెడికల్ బోర్డుకు 54 మంది హాజరు కాగా అందులో కేవలం ఐదుగురుని మాత్రమే అన్ ఫిట్ చేయడాన్ని ఆయన తప్పు పట్టారు. గత తొమ్మిది నెలల నుంచి వారు అనారోగ్యంతో విధులు నిర్వహించకుండా, వేతనాలు నష్ట పోయారని, పైగా వీరంతా రెండు సంవత్సరాల సర్వీస్ ఉన్న వారని, వీరిని అన్ ఫిట్ చేసి వారి పిల్లలకు కారుణ్యం కింద డిపెండెంట్ ఉద్యోగాలు ఇవ్వాల్సి ఉండగా, అది కాకుండా ఫిట్ ఫర్ సేం జాబ్ పేరుతో వారిని ఫిట్ చేసి వారికి అన్యాయం చేశారని ఆరోపించారు. సింగరేణిలో కారుణ్య నియామ కాలను రద్దు చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం, యాజమాన్యం కుట్రలు చేస్తున్నాయని ఆరోపించారు. దీనిని ఏఐటియుసితోపాటు మిగతా సంఘాలు కూడా తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని పేర్కొన్నారు. కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న హక్కును రద్దు చేస్తే ఏఐటియుసి ఊరు కోదని, అవసరమైతే సింగరేణిలో కార్మిక సంఘాలను కలుపుకొని పోరాటాలు చేయాల్సిన పరిస్థితి వస్తుందని హెచ్చరిం చారు. యాజమాన్యం వారికి వెంటనే తిరిగి మెడికల్ బోర్డు నిర్వహి ంచి అనారోగ్యంతో బాధపడుతున్న కార్మికులను, విధులు నిర్వహిం చలేని వారిని మెడికల్ ఇన్వాల్విడేషన్ చేయాలని ఏఐటియుసి డిమాండ్ చేస్తుందన్నారు. లేనిచో ఏఐటియుసి ఆధ్వర్యంలో ఆందో ళన కార్య క్ర మాలకు శ్రీకారం చుడుతామని ఆయన హెచ్చరి ంచారు. ఈ సమావేశంలో ఏఐటియుసి కేంద్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి జూపాక రాంచందర్‌తోపాటు బాధిత కార్మికులకుటుంబ సభ్యులు పాల్గొన్నారు

# సెప్టెంబరు 1 న రాయికల్ కు మంద కృష్ణ మాదిగ రాక



**రాయికల్ ఆగస్టు 24 (జనం సాక్షి)** రాయికల్ మండల కేంద్రం లో ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జి నక్క సతీష్ మాదిగ ఆధ్వర్యంలో వృద్ధులు దివ్యాంగులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంనికి ఎంఎస్పి జిల్లా అధ్యక్షుడు దమాల గంగారాం మాదిగ మాట్లాడుతూ... పెన్షన్ దారులకు కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో పెన్షన్ పెంచుతానని పెట్టి నమ్మించి అధికారంలోకి వచ్చి దాదాపు 20 నెలల గడుస్తున్న ఇచ్చిన హామీ పెన్షన్లు పెంచ కుండా వారి బకాయిలను చెల్లించకుండా పెన్షన్ దారులను మోసం చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీరును నిరసిస్తూ సెప్టెంబర్ 9న హైదరాబాదులో జరగబోయే మహాగర్జన ను విజయవంతం చేయడంలో భాగంగా సెప్టెంబర్ 1న రాయికల్ మండల కేంద్రంలో వికలాంగుల మహా గర్జన సన్నాహ సదస్సు నిర్వహిస్తున్నట్లు ఈ సదస్సుకు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ వస్తున్నట్లు ఎమ్మెస్పీ జిల్లా అధ్యక్షులు దుమాల గంగారం తెలిపారు. పెన్షన్ దారులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పి జిల్లా ఉపాధ్యక్షులు భువనగిరి కిషన్, జిల్లా కార్యదర్శి మీసాల సాయిలు. సీనియర్ నాయకులు పాలెపు బాలరాజు, రాయికల్ మండల్ దివ్యంగుల అధ్యక్షులు సామల్ల ప్రసాద్, ఉపాధ్యక్షులు పసుల గంగాధర్, ప్రధాన కార్యదర్శి చెంగలి మహేష్ సభ్యులు పల్లికొండ సుధాకర్, లొకిని గంగారాం, తిరుపతి, రాజేందర్, రాజు, పద్మ, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

# నేడు లింగాపూర్ గ్రామంలో సింగరేణి ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంప్



**యైటింక్లయిన్ కాలని ఆగస్టు 24 (జనంసాక్షి)** : లింగాపూర్ గ్రామంలో నేడు సింగరేణి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం గవర్నమెంట్ స్కూల్ నందు నిర్వహిస్తున్నట్లు ఆర్జీ-1 జీఎం లలిత్ కుమార్, అధికారి ప్రతినిధి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇట్టి వైద్య శిబిరం ఉదయం. 9:00 గంటల నుండి ప్రారంభం కానున్నట్లు తెలిపారు. ఇ ట్టి వైద్య శిబిరంలో సీజనల్ వ్యాధులైన జ్వరం, బీపీ, ఇతర జనరల్ పరీక్షలు చేసి తగిన మందులు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. కావున ఇట్టి ఉచిత వైద్య శిబిరాన్ని లింగాపూర్ గ్రామస్తు లు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

# ఘనంగా దుద్దేనపల్లిలో పోచమ్మ బోనాలు



**సైదాపూర్ ఆగస్టు 24 జనం సాక్షి)** సైదాపూర్ మండలంలోని దుద్దన పల్లి గ్రామ మొదటి వారు లోని ప్రజలు పోచమ్మ బోనాలను కన్నుల పండుగగా పోచమ్మ బోనాలు దప్పు సప్పుల మధ్య శివసత్తుల నుత్యాలు ఆటపా టలతో దేవాలయం వరకు సాగింది.ప్రతి ఏట శ్రావణ మాసం చివరి రోజు జాతర జరుగుతుంది.పచ్చని పంట పొలాల మధ్య పోచమ్మ దేవాలయం వద్ద మహిళలు నెత్తిన ఎత్తిన బోనాలను ప్రత్యేక పూజలు నిర్వహించి కొబ్బరికాయలు కొట్టి అమ్మ వారిని దర్శించు కున్నారు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పోచమ్మ తల్లికి మొక్కులు చెల్లించుకున్నారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు మహేందర్ రెడ్డి యాలం నరసింహారెడ్డి ఠాకూర్ రాజేందర్ సింగ్ బండ సురేందర్ రెడ్డి రవీందర్ రెడ్డి గోవర్ధన్ రెడ్డి గ్రామస్తులు కుల పెద్దల మధ్యలో ఘనంగా పోచమ్మ పండుగ నిర్వహించారు

# ఖమ్మంపల్లిలో జోరుగా అక్రమ మట్టి రవాణా...



**ముత్తారం ఆగస్టు 24(జనంసాక్షి)** ముత్తారం మండలం ఖమ్మంపల్లి గ్రామ శివారులోని ప్రభుత్వ భూమిలో అక్రమ మట్టి అక్రమ రవాణా జోరుగా సాగుతుంది. గ్రామం లో ని సర్వే నంబర్ 617లో ఎలాంటి అనుమతులు లేకుండా మట్టి రవాణా చేస్తున్నారు. ఆదివారం సెలవు రోజు కావడంతో అక్రమార్కులు మట్టి రవాణా చేస్తూ సొమ్ము కుదపెట్టుకుంటున్నారు. గ్రామస్తులు తమ ఇంటి అవసరాల కోసం పర్మిషన్లు ఇవ్వని అధికారుల చుట్టూ తిరిగిన పట్టించుకోవడంలేదని అక్రమార్కులు అక్రమంగా మట్టి రవాణా చేస్తున్న పట్టించుకోవడం లేదని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు .గ్రామంలో మట్టి రవాణా జరిగితుందని కొంతమంది గ్రామస్తులు అధికారులకు సమాచారం ఇవ్వడం తో రెవిన్యూ అధికారులు జేసిబి, ట్రాక్టర్ లను పట్టుకొని వదిలేశారు.దింతో అధికారులు అక్రమ రవాణా చేస్తున్న వాహనాలను మామూళ్లు తీసుకొని వదిలి పెట్టినట్లు ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# మాచనపల్లి పాఠశాలలో విద్యార్థులకు ఇంగ్లీష్ చేతిరాత శిక్షణ కార్యక్రమం



**జమ్మికుంట, ఆగస్టు (24 జనం సాక్షి):** కరీంనగర్ జిల్లా కలెక్టర్ శ్రీమతి ప్రమేల సత్పతి జిల్లా స్థాయిలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు చేతిరాత పోటీలను నిర్వహిస్తున్న ందున అందులో భాగంగా జమ్మికుంట మండలంలోని ఎంపీ యుపిఎస్ మాచనపల్లి పాఠశాలలో విద్యార్థులకు అంతర్జాతీయ చేతిరాత నిపుణులు దిడ్డి సతీష్ చే చేతిరాత శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఇంగ్లీష్ చేతిరాత యందు దిడ్డి సతీష్ అంతర్జాతీయ చేతిరాత నిపుణులుచే మెలకువలు, పెన్ను పట్టుకునే పద్ధతి, అక్షర సక్రమంగా ఎలా రాయాలి, ఎలా కూర్చోవాలి ,అక్షర ఒకే విధంగా ఎలా రాయాలి, సులభంగా వేగంగా ఎలా రాయాలి, మొదలగు అంశాల గురించి ఆదివారం రోజు పూర్తిగా శిక్షణ ఇచ్చారు.పాఠశాలలో విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధి కోసం ఇలాంటి శిక్షణ కార్యక్రమాలు ఎన్నో నిర్వహించడం జరుగుతుందని ప్రధానోపాధ్యాయులు తెలిపారు. శిక్షణ అనంతరం దిడ్డి సతీష్ మాట్లాడుతూ విద్యార్థులందరూ ప్రతిరోజు 20 నిమిషాలు చక్కగా ప్రాక్టీస్ చేసినట్లయితే 21 రోజుల్లో చక్కని చేతిరాత మీ సొంతం అవుతుందని ఆ చక్కని చేతి ద్వారా పరీక్షల్లో ఎక్కువ మార్కులు సంపాదించుకో వచ్చునని, నోట్స్ చక్కగా ప్రిపేర్ చేసుకో వచ్చునని తెలిపారు. అనంతరం చేతిరాత పుస్తకాలను విద్యార్థులకు అందజేశారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బి. వేణు మాధవ్, ఉపాధ్యాయులు ఎం. విజయ్ కుమార్, ఏఏపిఎస్ చైర్మన్ పి. సునీత, సభ్యులు, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఉమ్మడి జిల్లాకు రెండు సీఓఈ మైనార్టీ కళాశాలల మంజూరు



**నిజామాబాద్ జిల్లా బ్యూరో ఆగస్టు 24 (జనం సాక్షి)** :మైనారిటీ గురుకులాల విద్యాస ంస్థలు (టెమ్రిస్) ఆధ్వర్యంలో సెంటర్ ఆఫ్ ఎక్సెలెన్స్ (సీఓఈ) కళాశాలలు రెండు మంజూర య్యాయి. ఈ మేరకు టెమ్రిస్ సెక్రటరీ షఫియుల్లా ఉత్తర్వులు జారీచే శారు. సీఓఈ కళాశాల నాగార ంలో బాలుర కోసం మరియు బాలికల కోసం ధర్మపురి హిల్స్ లో గల మదీనా ఈద్గా లో గల గర్ల్స్ 3 లో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు టెమ్రిస్ ఉమ్మడి జిల్లా ఆర్.ఎల్.సీ బాసీర్ తెలిపారు. ఉమ్మడి జిల్లా మైనారిటీ కేటగిరీకి చెందిన (ముస్లింలు, క్రిస్టియన్లు, పార్సీలు, జైనులు, సిక్కులు) వారితో పాటు నాన్ మైనారిటీ కోటా కింద (ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓసీ) అర్హత కలిగిన విద్యార్థులు దరఖాస్తు చేసు కోవాలని సూచించారు. ఎంపీసీ, బైపీసీ గ్రూపుల్లో ఇంటర్ మొదటి సం వత్సరం విద్యనభ్య సిస్తున్న విద్యార్థులు అర్హులన్నారు. దరఖాస్తులు సమర్పించడానికి ఈనెల 29 వరకు గడువు ఉందన్నారు. మరిన్ని వివరాలకు మైనారిటీ గురుకులాల ప్రిన్సిపాల్ సయ్యద్ హైదర్ 8985783 112, ఆయేషా 8555030851 ఉమ్మడి నిజామా బాద్ జిల్లా ప్రాంతీయ సమన్వయాధికారి బసీర్ కార్యాలయం లేదా 984 9419469 నంబర్లకు సంప్రదించాలన్నారు.

# మానవత్వం చాటుకున్న కోరుట్ల సీఐ సురేష్ బాబు



**కథలాపూర్(కోరుట్ల ) ఆగస్టు 24 (జనం సాక్షి):**జగిత్యాల జిల్లా కోరుట్ల సీఐ సురేష్ బాబు కోరుట్ల నుండి జగిత్యాల వెళ్తున్న క్రమంలో వెంకటాపూర్ గ్రామ శివారులో బైకు నీ లారీ ఢీకొట్టడంతో ముగ్గురు తీవ్రంగా గాయపడడంతో సిఐ సురేష్ బాబు మానవత్వం చాట్ చేసుకోవడం జరిగింది తాను వెళుతున్న పోలీస్ వాహనంలో క్షతగాత్రు లను ఆసుపత్రికి తరలించడం జరిగింది.సీఐ సురేష్ బాబునీ పలువురు అభినందించడం జరిగింది.

# 1984 -85 పూర్వ విద్యార్థుల సమ్మేళనం

సదాశివ గారు ఆగస్టు 24( జనం సాక్షి) మండలంలోని వడ్లూరు ఎల్లారెడ్డి సెకండరీ పాఠశాల లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించుకున్నారు. చిన్ననాటి జ్ఞాపకాలు జ్ఞాపకం చేసుకున్నారు .ఈ కొంత మంది మంచి మంచి స్థానంలో ఉద్యోగాలు చేస్తున్నారు. ఇంకొంతమంది వివిధ రాజకీయ పదవులు ఉన్నారు. పాల్గొన్న విద్యార్థులు రమేష్, వెంకటి, శ్రీనివాస్, మల్లారెడ్డి, బాపురెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# అక్రమ మొరం దందాపై.. పోలీసుల కొరడా



**నిజామాబాద్ జిల్లా బ్యూరో ఆగస్టు 24 (జనం సాక్షి) :**కామారెడ్డి జిల్లా బీర్కూర్ మండలంలోని తిమ్మాపూర్ అటవీ ప్రాంతంలో జరుగుతున్న అక్రమ మొరం దందాపై బీర్కూర్ పోలీసులు కొరడా ఝుళిపించారు. బీర్కూర్ ఎస్ ఐ పి. రాజశేఖర్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. తిమ్మాపూర్ శివారులో గల గుట్ట ప్రాంతంలో శనివారం జేసీబీతో మొరం తవ్వకాలు జరుపుతున్నట్లు తమకు విశ్వసనీయ సమాచారం అందిందని, దీంతో అక్కడికి వెళ్లి చూడగా మొరం తవ్వకాలు జరుపుతున్న ఒక జేసీబీ, మొరం తరలిస్తున్న మూడు టిప్పర్లను పట్టుకొని సిజ్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు అయన తెలియజేశారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ మండలంలో ఎక్కడైనా మొరం, ఇసుక తవ్వకాలు, అక్రమ రవాణా చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదని అయన తేల్చి చెప్పారు.

# ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన



**ఎలిగేడు,ఆగస్టు 24(జనంసాక్షి) :** డార్వి ఫౌండేషన్ సౌజన్యంతో దీపిక హాస్పిటల్ డాక్టర్ ఆర్ వెంకటేశ్వర్లు జనరల్ ఫిజీషియన్ ఆదివారం ఎలిగేడు మండలం, సుల్తానాపూర్లో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ శిబిరంలో 150 మంది కి ఉచిత పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు.గ్రామీణ ప్రాంతంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం చాలా ఆనందంగా ఉందని భరోసా స్వచ్ఛంద సేవ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు అక్కినపల్లి నాగరాజు అన్నారు.అనంతరం సంస్థ తరఫున సన్మానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎలిగేడు మండల తాజా మాజీ ఎంపీపీ తానిపర్తి స్రవంతి మోహన్ రావు,సుల్తాన్పూర్ తాజా మాజీ సర్పంచ్ అర్సనపల్లి వెంకటేశ్వరరావు భరోసా స్వచ్ఛంద సేవ సంస్థ సభ్యులు తాటిపల్లి సతీష్ బాబు, మల్యాల వేణుగోపాల్,తదితరులు పాల్గొన్నారు.

# సురవరం సుధాకర్ రెడ్డికి సిపిఎం నివాళి



**నిజామాబాద్ జిల్లా బ్యూరో ఆగస్టు 24 (జనం సాక్షి) :**సిపిఎం పార్టీ కార్యాలయంలో సిపిఐ మాజీ అఖిల భారత ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్ రెడ్డి సంతాప సమావేశాన్ని నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ రమేష్ బాబు పూలమాలలు వేసి నివాళులు అర్పించి, అనంతరం మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి ఆయన కమ్యూనిస్టు పార్టీ సిద్ధాంతాలతో ప్రజల పక్షాన జీవితాంతం పనిచేసి, అనేక పోరాటాలను నిర్వహించారని, అటు పార్లమెంట్లో ఇటు బయట కష్టజీవుల సమస్యల పైన నిరంతరం కృషి చేశారని కమ్యూనిస్టుల ఐక్యత కోసం కృషి చేశారని ఆయన అన్నారు. సాధారణ జీవితాన్ని గడుపుతూ అనేకమంది యువ నాయకులకు ఆదర్శంగా నిలిచారని చివరి వరకు కమ్యూనిస్టు విలువలకు కట్టుబడి కృషి చేయటం నేటి యువత ఆచరించదగ్గ విషయమని ఆయన అన్నారు. ఆయన చివరివరకు మతోన్మాదానికి, పెట్టుబడిదారీ విధానానికి వ్యతిరేకంగా అభిరామంగా కృషి చేశారని ఆయన స్ఫూర్తితో భవిష్యత్ తరాలు మతోన్మాద విధానానికి వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించినప్పుడే ఆయన ఆశయాలను కొనసాగించిన వారవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు నగర నాయకులు కటారి రాములు, రాజు, చక్రి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఉపాధ్యక్షుడుకి ఘన సన్మానం మండలంలోని బిజెపి కార్యకర్తలు

**కథలాపూర్,ఆగస్టు 24( జనం సాక్షి)**కథలాపూర్ మండలంలోని భారతీయ జనతా పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా ఉపాధ్యక్షులుగా ఎన్నికైన రాచమడుగు వెంకటేశ్వర్రావు కి ఆదివారం రోజు మండలంలోని తాండ్రియాల,గంభీర్పూర్, బొమ్మన గ్రామ నాయకులు, కార్యకర్తలు ఘనంగా సన్మానం చేసి వేములవాడ నియోజకవర్గ మరియు సిరిసిల్ల జిల్లా కార్యవర్గంలో స్థానం రావడంతో సంతోషాన్ని వ్యక్తం చేసారు ఈ కార్యక్రమంలో కథలాపూర్ మండల అధ్యక్షులు మల్యాల మారుతి,సీనియర్ నాయకులు బద్రి సత్యం,ఆనంద్ రెడ్డి,కాసోజీ ప్రతాప్, సునీల్,శ్రీను,నవీన్,మహేందర్, రాజేష్,సాయి రెడ్డి,రమేష్, రాజేశం, లింగమూర్తి, జగన్, అశోక్, రఘు,స్వామి,బాపురెడ్డి, సురేష్ బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.



# విద్యా, వైద్యం ఉచితంగా అందించాల్సిన బాధ్యత ప్రభుత్వాలదే

## వ్యవసాయ కార్మికుల శిక్షణ తరగతులలో రమేష్ బాబు



**నిజామాబాద్ జిల్లా బ్యూరో ఆగస్టు 24 (జనం సాక్షి) :**తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నిజాంబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కార్యకర్తలకు శిక్షణ తరగతులను అదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం జెండాను కార్మిక సంఘం సీనియర్ నాయకురాలు శకుంతల ఎగరవేశారు. అనంతరం శిక్షణ తరగతులను ప్రారంభిస్తూ సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఏ రమేష్ బాబు మాట్లాడుతూ కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలందరికీ కనీసం కూడు , గూడ,గుడ్డ ఇప్పించడంతోపాటు విద్యా వైద్యాన్ని ఉచితంగా అందించినప్పుడే ప్రజలు కొంతైనా జీవన ప్రమాణాలను పెంచుకోవటానికి ఉపయోగపడుతుందని అన్నారు. కానీ ప్రభుత్వాలు దేశంలో ఉన్న పెట్టుబడిదారులకు, కార్పొరేట్ కంపెనీలకు సంపదను , వనరులను కట్టబెడితే దేశంలో నిరుద్యోగం పేదరికం పెరిగి ఉపాధి అవకాశాలు తగ్గిపోతున్నాయని, ప్రజా సమస్యలను పట్టించుకోకుండా నిత్యవసర సరుకుల ధరలను పెంచుతూ ప్రజలను నిర్లక్ష్యం చేయటంతో ప్రమాణాలు పడిపోతున్నాయని, ఈ విధానాలకు వ్యతిరేకంగా కష్టజీవులు అందరూ ఐక్యంగా పోరాడినప్పుడే తమ సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు తగ్గి పేదలు పట్టణాలకు వలసలు వెళ్తున్నారని, పట్టణాల్లో కూడా ఉపాధి దొరకక అప్పుల పాలయ్యి, ఆకలి చావు చస్తున్నారని, వీటిని నివారించటానికి ఐక్య పోరాటాలు తప్ప మరొక మార్గం లేదని అన్నారు. ఉపాధి హామీ కూలీలకు పని దినాలను పెంచడంతోపాటు కూలిరెట్లను పెంచాలని, ఇల్లు లేని నిరుపేదలకు ఇండ్లను నిర్మించి నిరుపేదలను ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బుర్రి ప్రసాద్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సత్యనారాయణ, పెద్ది వెంకట్ రాములు, జిల్లా నాయకులు లక్ష్మి, నర శంకర్ లతోపాటు సాయిలు, గోవర్ధన్, లావణ్య తదితరులతోపాటు వివిధ గ్రామాల కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న కాంగ్రెస్

## బీజేపీ మండలాధ్యక్షుడు నాగేళ్ల సాయి కిరణ్



**ఆగస్టు 24 (జనం సాక్షి) :**కాంగ్రెస్ నాయకులు పనుల జాతర పేరిట ప్రజలను మోసం చేస్తున్నారని బీర్కూర్ మండల బీజేపీ అధ్యక్షుడు నాగేళ్ల సాయి కిరణ్ విమర్శించారు. ఈ సందర్భంగా బీర్కూర్ మండల కేంద్రంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ ఈనెల 22వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనుల జాతారను ప్రారంభించడం సంతోషమన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి పనులకు గాను 2200 కోట్లు మంజూరు చేస్తున్నామని గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి సీతక్క ప్రకటన తెలియజేయడం జరిగిందని, ఈ నిధులు కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన ఎన్ఆర్ఈజీఎస్ కి సంబంధించినవని, ఈ నిధులలో 60 శాతం కేంద్ర ప్రభుత్వం వాటా ఉంటే 40 శాతం రాష్ట్రప్రభుత్వం వాటా ఉంటుందని అన్నారు. ఈ నిధులలో కేంద్ర ప్రభుత్వం వాటా 1320 కోట్ల రూపాయలు ఉన్నాయని, 880 కోట్ల రూపాయలు నిధులు రాష్ట్ర ప్రభుత్వానివి కాగా మొత్తం రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తుందని చెప్పడం దురదృష్టకరమన్నారు. అలాగే అభివృద్ధి కార్యక్రమాలకు భూమి పూజ చేసేందుకు గ్రామంలోకి వచ్చిన కాంగ్రెస్ నాయకులు రేవంత్ రెడ్డి గ్రామ అభివృద్ధి కోసం నిధులు విడుదల చేశారని, సొంత డప్పు కొట్టుకోవడం సిగ్గుచేటన్నారు. ఇటీవల రాష్ట్ర గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి సీతక్క కేంద్ర జాతీయ గ్రామీణ అభివృద్ధి సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ని కలిసి తెలంగాణ రాష్ట్రంలోని గ్రామాల అభివృద్ధి కోసం నిధులు కేటాయించాలని కోరడం జరిగిందని, దానికి కేంద్ర ప్రభుత్వం స్పందించి విధులు కేటాయించారన్నారు. కేంద్ర ప్రభుత్వం గ్రామాల అభివృద్ధి కోసం ఎన్నో నిధులు కేటాయిస్తుందని, కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలన్నీ ప్రజల్లోకి తీసుకెళ్తామని విలేకరుల సమావేశంలో తెలియజేశారు. బీర్కూర్ మండలంలో గ్రామాల అభివృద్ధి కోసం 1. 54 లక్షల 36 వేల రూపాయలు నిధులు విడుదలయితే దాంట్లో కేంద్ర ప్రభుత్వం వాట అక్షరాల 96 లక్షల 30,660 రూపాయలు ఉన్నాయని, అలాగే గ్రామాల అభివృద్ధి కోసం నరేంద్ర మోడీ ఎంతో కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి మల్లెల యోగేశ్వర్, మండల ఉపాధ్యక్షులు వడ్ల బస్వరాజ్, చేపూరి హనుమాండ్లు, బిజెపి నాయకులు బీరుగొండ, రవి, సాయిబాబా, విట్టల్, రాజు, కార్యకర్తలు ప్రవీణ్, సందీప్ గజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# భీమేశ్వర ఆలయ అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలి



**వేములవాడ, ఆగస్టు 24 (జనంసాక్షి):** భీమేశ్వర ఆలయంలో అభివృద్ధి పనులు వేగంగా పూర్తి చేయాలని అధికారులను ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆదేశించారు .వేములవాడ శ్రీ రాజరాజేశ్వర ఆలయ విస్తరణ పనులు చేపట్టనున్న నేపథ్యంలో భీమేశ్వర ఆలయంలో కల్యాణ మండపం, హెూమ, వ్రత మండపం, షెడ్ నిర్మాణం, క్యూ లైన్లు, సీసీ ఫ్లోరింగ్ పనులు చేపట్టడం జరుగుతున్నది భక్తులకు దర్శనం కోసం చేస్తున్న పనులపై ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ మహేష్ బి గితే ఆదివారం కలిసి వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ గెస్ట్ హౌస్ లో అధికారులు, కాంట్రాక్టర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అంతకు ముందు రాజన్న దర్శనం చేసుకోగా, ఆలయ అర్చకులు స్వాగతం పలికారు. స్వామి వారిని విప్, కలెక్టర్, ఎస్పీ దర్శించుకొని, ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం విప్ మాట్లాడారు. సమ్మక్క సారక్క జాతర వస్తున్న నేపథ్యంలో రాజన్న భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. పనులు వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు .పనులలో అలసత్వం ప్రదర్శించవద్దని సూచించారు.కార్యక్రమంలో ఆలయ ఈఓ రాధాభాయ్, ఆలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వంలో ప్రజలు పరేషాన్

## కాంగ్రెస్ పార్టీ నుండి తెరాస పార్టీలో భారీ చేరికలు



**బిచ్కుంద ఆగస్టు 24 (జనంసాక్షి)**
వివిధ పార్టీ నాయకులు కార్యకర్తలు తమ పార్టీ ఓటమి తరువాత, అధికారంలో ఉన్న పార్టీ కండువా కప్పుకుంటారు కానీ అధికారంలో ఉన్న పార్టీని వదిలి ఇతర పార్టీలలో వెళ్లడం చాలా అరుదు. వివరాల్లోకి వెళితే జుక్కల్ నియోజకవర్గంలో ఆదివారం నాడు కాంగ్రెస్ పార్టీ నుంచి తెరాస పార్టీలో భారీ చేరికలు జరిగాయి. మద్నూర్ మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు తైదలవర్ రాజు మరియు తన అనుచరులతో పాటు అంతాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు విఠల్ పటేల్ తదితరులు జుక్కల్ మాజీ శాసన సభ్యుడు హన్మంత్ షిండే ఆద్వర్యంలో గులాబీ కండువా కప్పుకున్నారు. కాంగ్రెస్ పార్టీ ఇస్తానన్న 6 గ్యారెంటీలు, 420 హామీలు అమలు చేయడంలో ప్రజలకు మోసం చేస్తున్న ఈ ప్రజా ప్రభుత్వము విఫలం అవడంతో కాంగ్రెస్ పార్టీ విడి గులాబీ పార్టీకి చేరుతున్నామని వారన్నారు. వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి భవిష్యత్ లో ఎవరూ నమ్మరని, వారికి మేము కాని ప్రజలు కాని రాబోయే స్థానిక ఎన్నికలలో కానీ, భవిష్యత్ ఎన్నికలలో సైతం ఎపుడు జరిగిన జుక్కల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెబుతారన్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే షిండే మాట్లాడుతూ తెరాస పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీ ప్రలోభాలకు లొంగి పార్టీ నుంచి విడిన నాయకులకు, కార్యర్తలకు కొన్ని సూచనలు చేశారు. మీరు భయపడకుడని, రాబోయే భవిషత్ మనదేనని, ఎవరైనా సరే రానున్న స్థానిక ఎన్నికల ముందే పార్టీలో మీకు సాదరంగా ఆహ్వానిస్తున్నామని, ఏ కష్టం వచ్చినా మీకు నేను ఉన్న అని భరోసా కల్పించారు. జుక్కల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన కొందరు అధికారులకు తప్పుదోవ పట్టిస్తున్నారని, అంతేగాకుండా విలేఖరులకు అక్రమ కేసులు పెట్టి భయభ్రాంత్రులకు గురి చేస్తున్నట్లు గతంలోనే పేర్కొన్నారు. తమ హయాంలో ఇలా చేయలేదని గుర్తు చేశారు. రాబోయే రోజుల్లో మనదే అధికారం అని తేల్చి చెప్పారు.

## చొప్పదండి నియోజకవర్గం గంగాధర - ఉప్పర మల్యాల నుంచి ప్రారంభమైన పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ జనహిత రెండో విడత పాదయాత్ర





**కరీంనగర్ జిల్లా బ్యూరో, ఆగస్టు 24 (జనంసాక్షి) :**
చొప్పదండి నియోజకవర్గం గంగాధర – ఉప్పర మల్యాల నుంచి ప్రారంభమైన పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ జనహిత రెండో విడత పాదయాత్రకు ముఖ్య అతిథిగా హాజరైన ఏఐసిసి ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్. పాదయాత్ర లో పాల్గొన్న మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఎమ్మెల్యేలు మేడిపల్లి సత్యం, మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ ఇతర ముఖ్య నేతలు. సేవాదళ్ ఆధ్వర్యంలో పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ జాతీయ పతాకం ఆవిష్కరణ చేశారు. జన సందోహంతో కిక్కిరిసిపోయిన ఉప్పర మాల్యాల పాదయాత్ర ప్రాంగణం. టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ జనహిత పాదయాత్ర కు బిసి సంఘాల సంఘీభావం తెలిపారు. భారీగా తరలివచ్చిన బిసి సంఘాల నాయకులు, కార్యకర్తలు, ముదిరాజ్, మున్నూరుకాపు, యాదవ్, గౌడ, పద్మశాలి సంఘాలు మహేష్ కుమార్ గౌడ్ పాదయాత్ర కు స్వాగతం పలుకుతూ... కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న బిసి రిజర్వేషన్లు పై వారు హర్షం వ్యక్తం చేస్తూ.. పాదయాత్ర లో పాల్గొన్నారు. కురిక్యాల లో ఇందిరమ్మ లబ్ధి దారులు భాగ్య – గంగయ్య దంపతుల ఇళ్లను టిపిసిసి అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, ఏఐసిసి ఇంచార్జీ మీనాక్షి నటరాజన్, మంత్రి పొన్నం ప్రభాకర్, ఇతర నేతలు పరి శీలిం చారు. ఉప్పర మాల్యాల గ్రామంలో అంబెడ్కర్ కు పూల మాల వేసి జనహిత పాదయాత్ర ప్రారంభించిన మీనాక్షి నటరాజన్.. టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్.

### కాంగ్రెస్ ఇంచార్జి మీనాక్షి నటరాజన్, పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రులకు వెలిచాల రాజేందర్ రావు ఘన స్వాగతం.. 200 వాహనాలతో జనహిత పాదయాత్రకు తరలి వెళ్లిన పార్లమెంటు ఇంచార్జి రాజేందర్ రావు..



**కరీంనగర్ జిల్లా బ్యూరో, ఆగస్టు 24 (జనంసాక్షి) :**
గంగాధర్ మండలం ఉప్పర మల్యాలలో చేపట్టిన జనహిత పాదయాత్రకు హాజరవుతున్న కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, పిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు పొన్నం ప్రభాకర్, వివేక్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు కొత్తపల్లిలోని వెలిచాల కార్యాలయం వద్ద ఆదివారం సాయంత్రం కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు ఘన స్వాగతం పలికారు. వారందరికీ రాజేందర్ రావు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఆ తర్వాత 200 వాహనాలతో భారీ ర్యాలీగా వెలిచాల రాజేందర్ రావు ఉప్పర మల్యాలలో జరిగే కాంగ్రెస్ జనహిత పాదయాత్ర కార్యక్రమానికి తరలివెళ్లారు. కాంగ్రెస్ నాయకులు, మాజీ కార్పొరేటర్లు మాజీ కాంగ్రెస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పార్టీ శ్రేణులు 500 మందితో రాజేందర్ రావు పాల్గొన్నారు.



### వర్షాలతో కొట్టుకుపోయిన మట్టి రోడ్డును

## త్వరగా మరమ్మతులు చేయాలి

### ప్రజాబంధు జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం..

**గంభీరావుపేట ఆగస్టు 24 (జనంసాక్షి):**
ఆదివారం రోజు గంభీరావుపేట మండల కేంద్రంలో ఇండియా ప్రజాబంధు జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం మాట్లాడుతూ మట్టి రోడ్డు తెగిపోయిన దానిని గురించి లింగన్నపేట సిద్దిపేట ప్రధాన రహదారి నుంచి మధ్యలో ఉన్న వాగులో తాత్కాలికంగా పోసిన మట్టి రోడ్డు వాగు ఉధృతంగా రావడంతో మట్టి రోడ్డు కొట్టుకుపోయి కామారెడ్డి సిద్దిపేట రాకపోకలు నిలిచిపోయాయి... గత సంవత్సరం తాత్కాలికంగా మట్టి పోసిన రోడ్డు తెగిపోయిన విషయం మండల ప్రజా ప్రతినిధులకు బ్రిడ్జి పనులపై ప్రజా ప్రతినిధులు నాయకులు మాట్లాడలేని పరిస్థితి వ్యవసాయ రైతులకు ప్రజలకు ప్రయాణికులకు ఇబ్బందులు జరుగుతున్న ,స్థానిక ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావు నిర్లక్ష్యం వల్లనే బ్రిడ్జి కూల్చివేసిన ఘటన గంభీరావుపేట మండల కేంద్రంలో చోటు చేసుకోవడం జరిగింది , అనిగత ప్రభుత్వం చేసిన తప్పుల వల్లనే ఈరోజు రాకపోకలకు అంతరాయం ఏర్పడిందని స్థానిక ఎంపీ బండి సంజయ్ కుమార్ ఆయన కూడా ఇంతవరకు బ్రిడ్జిని సందర్శించిన దాఖలాలు పోలేవు బ్రిడ్జి పనులను తొందరగా చేపట్టే విధంగా చర్యలు, తీసుకోవలసిన బాధ్యత ఎంతైనా ఉందని తెలిపారు, స్థానిక కాంట్రాక్టర్ అతి త్వరలో మట్టి పోసి ప్రజలకు అంతరాయం కలవకుండా చూడాలని తెలిపారు,ప్రభుత్వం స్పందించి తొందర్లో బ్రిడ్జి పనులను చేపట్టాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు ,ఈ కార్యక్రమంలో జాతీయ మాలల ఐక్యవేదిక జిల్లా అధికార ప్రతినిధి పిట్ల రఘు నాయకులు బరిగేల సురేష్ పాల్గొన్నారు

### కమీ""షనరే "''...కాం"ట్రాక్టర్"

# అంతా నేనే..

మెమో జారీ చేసినట్టు సమాచారం.
అయితే గణపతి నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం అవుతునయనా సాకుతో మున్సిపల్ అధికారులు రోడ్ ప్యాచ్ వర్కు పనులు టెండర్ పిలిచి కాంట్రాక్టర్ కు అపాజేపాలి.కానీ కోరుట్ల మున్సిపల్ కమిషనర్ అని తానై శానిటేషన్ కార్మికులతో రాత్రంతా రోడ్ ప్యాచ్ వర్క్ పనులు చెపిస్తున్నారు.కానీ ఈ ప్యాచ్ వర్క్ పనులు ఎలాంటి నాణ్యత ప్రమాణాలు పాటించకుంట తూ తూ మాత్రంగానే రోడ్డు ప్యాచ్ వర్క్ పనులు చెపిస్తున్నారు.కానీ ఈ ప్యాచ్ వర్క్ పనులు టెండర్ కు పిలిచి కాంట్రాక్టర్ కు అపజేపాలి.కానీ ఈ పనులను టెండర్ కు పిలవక పొగ ఆయనే స్వయంగా మున్సిపల్ ట్రాక్టర్ల తో జే.సీ.బీ తో కోరుట్ల వాగు నుంచి ఇసుక ,కంకర,సిమెంట్ తెప్పించి మరి శానిటేషన్ కార్మికులతో రాత్రంతా పనులు చేయడం ఏంటని అదే ఒక కాంట్రాక్టర్ నాణ్యత ప్రమాణాలు పాటించక పనులు చేస్తే అధికారులకు విన్నవించుకుంటాం. కానీ అదే మున్సిపల్ అధికారులే నాణ్యత ప్రమాణాలు పాటించక పనులు చేస్తే ఎవరికి చెప్పుకోవాలో..?అని కోరుట్ల పట్టణ ప్రజలు గుసగుసలు ఆడుతున్నారు.అలాగే ప్రతి ఏట గణేష్ నిమజ్జన వేడుకలకు,బతుకమ్మ,దసరా పండుగలకు కొరకు మున్సిపల్ బడ్జెట్ నుండి సుమారుగా 20 లక్షలు బడ్జెట్ ను మున్సిపల్ జనరల్ ఫండ్ నుడి కేటాయిస్తారు. మరి ఈ పండుగల కాంట్రాక్ట్ పనులు కూడా ఈ సారి ఈ సార్ చేసిన ఆశ్చర్యంపోవడంలో తప్పులేదు.. ఈ పనులను టెండర్ కు పిలుస్తాడా..?లేక ఈ సారే చేస్తాడా.వేచి చూడాలి..?

**కార్మికులకు ఏమన్నా ప్రమాదం సంభవిస్తే ఎవరు బాధ్యులు..?**
శానిటేషన్ కార్మికులకు ప్రమాదాలు జరిగిన సంఘటనలు ఉన్నాయి.గత కొన్ని సంవత్సరాల క్రితం వ్యాన్ డ్రైవర్ నిద్రమత్తులో పరిశుద్ధ కార్మికులకు యాక్సిడెంట్ చేసి రెండు నిండు ప్రాణాలను హరించిన సంఘటనలు ఉన్నాయి.ఇలాగే రాత్రి వేళ రోడ్డు పై పనులు చేస్తూ ఉంటే కార్మికులకు యాక్సిడెంట్ అయ్యే అవకాశం లేకపోలేదు.శానిటేషన్ కార్మికులకు ఏమన్నా ప్రమాదం సంభవిస్తే ఎవరు బాధ్యులు అనే ప్రశ్న కార్మికుల లో లేకపోలేదు.